NRT
AP Non Resident Telugu Society

# E - Magazine
# December 2025 Edition




NRT
AP Non Resident Telugu Society

## Andhra Pradesh Non - Resident Telugu Society
(An Entity of Govt of AP)

## » విషయ సూచిక

**విషయం** **పేజి నెం.**


| విషయం | పేజి నెం. |
|---|---|
| ప్రవాసాంధ్రుల శ్రేయస్సే మా ప్రభుత్వ లక్ష్యం | 3 |
| కల నుండి కార్యరూపానికి: ప్రగతి సమీక్ష (Dream to Reality: Progress Review) | 5 |
| భారతదేశంలో ఆస్తి కొనుగోలుపై NRIలకు మార్గదర్శకాలు | 7 |
| ఉద్యోగాల కోసం విదేశాలకు - ఇక్కట్లలో మహిళ కార్మికులు | 8 |
| హెల్ప్ లైన్ రిపోర్ట్ 1st డిసెంబర్ to 31 st డిసెంబర్ | 11 |
| ప్రవాసాంధ్రుల సమస్యల పరిష్కారానికి కృషి | 13 |
| ప్రవాసాంధ్ర భరోసా బీమా (PBB) - APNRTS ఇన్సూరెన్స్ స్కీమ్ | 15 |
| ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూములపై పునఃసర్వే | 18 |
| అనధికార భవనాలను చట్టబద్ధం చేసుకునే అవకాశం — BPS 2025 | 18 |
| ప్రముఖ దేవాలయాల దర్శనాలు | 19 |
| ఏపీ పోలీస్ NRI సెల్ - APNRTSకు చెందిన అధికారిక విభాగం | 20 |
| AP Investment Safety & Security Cell | 20 |
| కళా వారసత్వం - కలంకారి (Kalamkari) | 22 |
| తెలుగు సాహిత్యానికి వెలుగుదీపం — పింగళి నాగేంద్రరావు | 24 |
| ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు | 25 |
| తెలుగు సామెతలు తరతరాల జ్ఞాన సంపద | 25 |
| ఆంధ్ర ప్రత్యేక రుచి - చింతకాయ తొక్కు పచ్చడి | 25 |

# ప్రవాసాంధ్రుల శ్రేయస్సే మా ప్రభుత్వ లక్ష్యం

» డల్లాస్ తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి నారా లోకేష్



"తమకు అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమెరికా డల్లాస్ లోని కర్టిస్ కల్ వెల్ సెంటర్ లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొని ప్రసంగించారు. ముందుగా శ్రీ హరిహరపీఠం వేదపండితులు మంత్రి లోకేష్ కు వేదాశీర్వచనాలు అందించారు.

## ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం..

తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ "అమెరికాలో ఉన్నానా, ఆంధ్రప్రదేశ్ లో ఉన్నానా అనే అనుమానం వచ్చింది. మీ ఉత్సావం, జోష్ చూస్తుంటే.. నా యువగళం పాదయాత్ర రోజులు గుర్తుకువస్తున్నాయి. చంద్రబాబు గారిని 53 రోజులు పాటు అక్రమంగా బంధించినప్పుడు అమెరికాలోని ప్రవాసాంధ్రులు పెద్దఎత్తున బయటకు వచ్చి మాకు అండగా నిలిచి మా కుటుంబానికి కొండంత బలం ఇచ్చారు" అని అన్నారు. గతంలో అమెరికాలో, హైదరాబాద్ లోని స్టేడియంలో నిర్వహించిన గ్రాటిట్యూడ్ కార్యక్రమానికి సుమారు 45వేల మంది వచ్చి మాకు అండగా నిలబడ్డారు. ధైర్యం ఇచ్చారు. ఈ వేదికపై నిల్చొని మాట్లాడుతున్నానంటే మీరు అండగా నిలవడం వల్లే." అన్నారు. మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుని కాపాడే బాధ్యత మేము తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## స్పీడ్ కు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్ గా మారింది

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గురించి మాట్లాడుతూ "దేశంలో అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్లు ఉన్నాయి. ఒక్క ఏపీలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ఈ రోజు స్పీడ్‌కు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్‌గా మారింది. ఈ రోజు అన్ని రంగాల్లో ఏపీ స్పీడ్ గా ముందుకు వెళ్తోంది. ఒకే రాష్ట్రం–ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. అనంతపురం జిల్లాను ఆటోమోటివ్ హబ్‌గా చేశాం, కర్నూలులో పెద్దఎత్తున రెన్యూవబుల్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నాం, అనేక సిమెంట్ ఫ్యాక్టరీలు తీసుకువస్తున్నాం. చిత్తూరు, కడపకు ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్, నెల్లూరు జిల్లాకు డైవర్సిఫైడ్ మాన్యుఫ్యాక్చరింగ్, సోలార్ సెల్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు తీసుకువచ్చాం. ప్రకాశం జిల్లాను సీబీజీ హబ్‌గా తయారుచేస్తున్నాం.









కృష్ణా, గుంటూరులో రాజధానితో పాటు క్వాంటమ్ కంప్యూటర్ తీసుకువస్తున్నాం. ఉభయ గోదావరి జిల్లాల్లో ఆక్వాను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం.

రిఫైనరీలు, అనేక మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు తీసుకువస్తున్నాం. ఉత్తరాంధ్రకు వచ్చేసరికి ఐటీ, ఫార్మా, మెడికల్ డివైసెస్ మాన్యుఫ్యాక్చరింగ్ తో పాటు ఆర్సెల్లర్ మిత్తల్ స్టీల్ ప్లాంట్‌ను కూటమి ప్రభుత్వం తీసుకువస్తోంది. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం” అన్నారు. యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు విషయాలను మననం చేసుకుంటూ “ గంగాధర నెల్లూరులో రోడ్డు పక్కన బజ్జీలు విక్రయించే మోహన అనే మహిళను కలిశాను. ప్రభుత్వం నుంచి ఏం ఆశిస్తున్నారని అడిగినప్పుడు.. తన ఇద్దరు పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తే చాలని ఆమె చెప్పారని అన్నారు. అయితే తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ఆ రోజే నిర్ణయించుకున్నామని అన్నారు. తాము తిరగని దేశాలు లేవన్నారు. గత 17 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు, తద్వారా 16 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందాలు కుదుర్చుకున్నామని తెలిపారు. అవన్నీ వచ్చే మూడు నెలల్లో అమల్లోకి వచ్చేలా కృషి చేస్తున్నామని ఘంటాపథం గా చెప్పారు.

## జాబ్ క్రియేటర్స్‌గా తయారు కావాలి

ఉద్యోగాల గురించి మాట్లాడుతూ “జాబ్‌సీకర్స్‌గా మాత్రమే కాకుండా జాబ్ క్రియేటర్స్ గా మనం తయారుకావాల్సిన అవసరం ఉందని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కూడా మీకు అండగా నిలబడుతుందన్నారు. “అమెరికాలో మనకు ఇంత గౌరవం దక్కుతుందంటే. దానికి కారణం మనకంటే ముందు వచ్చిన వారు. 1960 నుంచి పెద్దఎత్తున తెలుగువారు అమెరికాకు వచ్చారు. అద్భుతంగా రాణించారు. మన గౌరవాన్ని పెంచారు. ఇప్పుడు ఆ బాధ్యత మన భుజస్కంధాలపై ఉంది. ఆ గౌరవాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నా. అందరం కలిసికట్టుగా పనిచేయాలి. ఒకరికొకరు అండగా నిలవాలి. అప్పుడే మనం అనుకున్నది సాధించగలుగుతాం” అని తెలియచేసారు.

# కల నుండి కార్యరూపానికి: ప్రగతి సమీక్ష
# (Dream to Reality: Progress Review)



APNRTS సంస్థకు క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (CRDA) నుండి చట్టబద్ధ అనుమతులు (Statutory Sanction) లభించిన అనంతరం, NRT ICON ప్రాజెక్ట్‌కు బంధించిన సబ్-స్ట్రక్చర్ పనుల నిర్వాహణ కోసం టెండర్లు ఆహ్వానించబడ్డాయి.

టెండర్లకు ముందుగా, ప్రాజెక్ట్ స్థలంలో సమగ్ర భూగర్భ పరిశీలనలు (Subsurface Soil Investigation) నిర్వహించారు. విస్తృతమైన జియోటెక్నికల్ అధ్యయనాలు మరియు నిపుణుల సాంకేతిక సలహాల ఆధారంగా, ప్రతిపాదిత ఐకానిక్ హై-రైజ్ టవర్‌కు దృఢమైన మరియు స్థిరమైన పునాది ఉండేలా నిర్మాణ డ్రాయింగ్స్‌ను అత్యంత జాగ్రత్తగా రూపొందించటం జరిగింది.

స్థలంలోని మట్టి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ప్రధాన ఆర్కిటెక్ట్‌లతో సమన్వయంతో పనిచేసిన స్ట్రక్చరల్ డిజైన్ టీమ్, దీర్ఘకాలిక స్థిరత్వం సాధించేందుకు పైల్ ఫౌండేషన్ విధానాన్ని అనుసరించటం జరిగింది. ఇది పూర్తిగా సైట్-స్పెసిఫిక్ ఇంజినీరింగ్ అవసరాలకు అనుగుణంగా తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయం.

## భూమి స్థాయి వాస్తవాలు: సవాళ్లు మరియు పరిష్కార వ్యూహం

ప్రాజెక్ట్ స్థలంలో బ్లాక్ కాటన్ మట్టి మరియు ఎక్కువ భూగర్భ జల మట్టం ఉండటం వల్ల ప్రాథమికంగా గణనీయమైన సవాళ్లు ఎదురయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో 35 అంతస్తుల భవనం నిర్మించడం అంటే అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, భద్రత మరియు నాణ్యతపై ఏ మాత్రం రాజీ లేని దృక్పథం అవసరం.

అదనంగా, మాన్సూన్ కాలంలో అధిక వర్షపాతం ఉండటంతో, ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేలా బలమైన ఎగ్జిక్యూషన్ వ్యూహం రూపొందించబడింది.

తీవ్రమైన వర్షాకాలం ఉన్నప్పటికీ, M/s Keller International సంస్థ అవలంబించిన సాంకేతిక నైపుణ్యం మరియు అమలు విధానం వల్ల పనులు ఎక్కడా నిలిచిపోకుండా కొనసాగాయి. పైలింగ్ సమయంలో భారీ స్థాయి తవ్వకాలను నివారించడం ఒక కీలక వ్యూహాత్మక నిర్ణయంగా నిలిచి, స్థల స్థిరత్వాన్ని మరియు ఉత్పాదకతను కాపాడింది.

మొత్తం 1,179 పైల్స్ 40 మీటర్లకు మించిన లోతులో డ్రిల్ చేయడం జరిగింది. వీటిలో 750 మి.మీ, 900 మి.మీ మరియు 1,200 మి.మీ వ్యాసాలు ఉపయోగించబడ్డాయి. దీని ద్వారా అత్యంత సురక్షితమైన మరియు దృఢమైన సబ్-స్ట్రక్చర్ నిర్మాణం సాధ్యమైంది.

సవరించిన ఫౌండేషన్ వ్యూహం మరియు నిర్మాణ డ్రాయింగ్స్‌ను IIT ముంబై ద్వారా పియర్-రివ్యూ చేయించాక, M/s Keller International కు టెండర్ అప్పగించబడింది. తదనంతరం పనులు పూర్తి స్థాయిలో ప్రారంభమయ్యాయి.

రోజంతా (24x7) పనిచేస్తూ 8కు పైగా పైలింగ్ రిగ్స్ సహాయంతో, పనులు లక్ష్య కాలపరిమితిలో విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ వ్యూహం వల్ల నిర్మాణ నష్టం లేదా ఆలస్యం వంటి ప్రమాదాలను పూర్తిగా నివారించిన విజయంగా నిలిచింది.

## సవాళ్ల నుంచి సర్టిఫికేషన్ వరకు

M/s Keller International చూపిన అత్యుత్తమ పనితీరుకు, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ M/s Turner, లీడ్ ఆర్కిటెక్ట్స్ SJA–JV, మరియు స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ సంస్థ M/s Optimal Engineering అందించిన నిరంతర పర్యవేక్షణ, మార్గదర్శకత్వం కీలకంగా నిలిచాయి.

ఈ సమన్వయంతో పైలింగ్ పనులు ఎలాంటి లోపాలు లేకుండా, రికార్డు సమయంలో పూర్తయ్యాయి. ఈ అసాధారణ పనితీరుకు గుర్తింపుగా, OHSSAI 10వ వార్షిక HSE & ESG Excellence Global Awards 2025లో ఈ ప్రాజెక్ట్‌కు 5-స్టార్ గోల్డ్ రేటింగ్ (సేఫ్టీ విభాగంలో) లభించింది. ప్రాంతంలోని ఈ నిర్మాణాలను భద్రతా ప్రమాణాలకు ఒక కొత్త మైలురాయిగా నిలిచింది.

సబ్-స్ట్రక్చర్ టీమ్ మొత్తం ప్రాజెక్ట్ కాలంలో అసాధారణ నిబద్ధత, సాంకేతిక నైపుణ్యం మరియు సమస్య పరిష్కార సామర్థ్యాన్ని ప్రదర్శించింది. భద్రత లేదా నాణ్యతపై ఎలాంటి రాజీ లేకుండా ఈ విజయం సాధ్యమైంది.

## (GC) General Contractor Tender

పైలింగ్ పనులు పూర్తైన అనంతరం, తవ్వక పనులు ప్రారంభమై ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఈ తవ్వకాలు జనవరి 2026 మధ్య నాటికి పూర్తవుతాయని అంచనా.

ఇదే సమయంలో, సివిల్ సూపర్‌స్ట్రక్చర్ నిర్మాణానికి టెండర్ ప్రక్రియ ప్రారంభించబడింది. టెక్నికల్ మరియు కమర్షియల్ అవసరాలను వివరించే టెండర్ డాక్యుమెంట్లు డిసెంబర్ మధ్యలో అధికారిక వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయబడ్డాయి.

ఈ టెండర్ ప్రక్రియను APNRTS పర్యవేక్షిస్తుండగా, ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఆసెట్ మేనేజ్‌మెంట్ అథారిటీ తయారు చేశారు. ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ మరియు లీడ్ ఆర్కిటెక్ట్స్ సాంకేతిక సూచనలు అందించారు.

టెండర్ ప్రస్తుతం ఓపెన్‌లో ఉండగా, APNRTS కార్యాలయంలో ప్రీ-బిడ్ డిజైన్ సమావేశాలు జరుగుతున్నాయి. విభిన్న అనుభవం కలిగిన అర్హత గల బిడ్డర్లు ఉత్సాహంగా పాల్గొనడం వల్ల మార్కెట్‌లో ఈ ప్రాజెక్ట్‌పై ఉన్న విశ్వాసం స్పష్టంగా కనిపిస్తోంది.

## పర్యావరణ పరిరక్షణ & స్థిరత్వంపై నిబద్ధత

APNRTS పర్యావరణ పరిరక్షణ మరియు స్థిరమైన అభివృద్ధి పట్ల ముందడుగు వేస్తోంది. నీరు, గాలి, శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు సమగ్ర పర్యావరణ నిర్వహణ ప్రణాళిక (EMP) అమలు చేయబడింది.

## ఈ ప్రాజెక్ట్‌కు

* SEIAA నుండి Environmental Clearance (EC)
* APPCB నుండి Consent to Establish (CTE) లభించాయి.

అదనంగా, బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (BEE) నుండి 5-స్టార్ ఎనర్జీ ఎఫిషియెన్సీ రేటింగ్ పొందింది. ECBC ప్రమాణాల అమలుతో డిజైన్ దశలోనే 22% ఎనర్జీ సేవింగ్స్ సాధ్యమయ్యాయి.

ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన Advanced EDGE Certification దిశగా కూడా ప్రాజెక్ట్ ముందుకు సాగుతోంది. ఈ సమగ్ర స్థిరత్వ ప్రమాణాలతో, NRT ICON ప్రాజెక్ట్ భారత్‌లో ఒక ప్రతిష్ఠాత్మక ల్యాండ్‌మార్క్‌గా, గ్లోబల్ కంపెనీలను ఆకర్షించే కేంద్రంగా, భారీ ఉపాధి అవకాశాలు సృష్టించే ప్రాజెక్ట్‌గా నిలవనుంది.

## ప్రవాసాంధ్రులకు సువర్ణావకాశం

పైన వివరించిన ప్రాజెక్టులో ప్రస్తుతం అమ్మకానికి చాలా కొద్ది యూనిట్లు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఆసక్తి ఉన్న విదేశీ కొనుగోలుదారులకు ఇప్పుడు ఇది ఒక అపూర్వమైన అవకాశం. ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం ద్వారా మీరు అభివృద్ధి చెందుతున్న ప్రతిష్ఠాత్మక సముదాయంలో స్వంత యూనిట్‌కు యజమాని కావడంతో పాటు, ఈ ప్రాజెక్టు విజయాన్ని ప్రత్యక్షంగా ఆస్వాదించే భాగస్వామిగా నిలుస్తారు. ఆసక్తి ఉన్న వారు ఈ అరుదైన అవకాశాన్ని వినియోగించుకుని తక్షణమే సంప్రదించగలరు. మెయిల్ ఐడి : icon@apnrts.com


info@apnrts.com www.apnrts.ap.gov.in /APNRTSOCIETY /APNRTSOfficial 24/7 APNRTS హెల్ప్ లైన్ +91 863 2340678 +91 85000 27678

# భారతదేశంలో ఆస్తి కొనుగోలుపై NRIలకు మార్గదర్శకాలు

(FEMA & భారత ఆదాయపు పన్ను చట్టాల ప్రకారం)
చట్టబద్ధ అర్హత (FEMA ప్రకారం)

FEMA, 1999 సెక్షన్ 6(5) ప్రకారం, NRI / OCI / PIOలు భారతదేశంలో నివాస మరియు వాణిజ్య ఆస్తులను RBI అనుమతి లేకుండానే కొనుగోలు చేయవచ్చు.

వ్యవసాయ భూములు, ఫార్మ్‌హౌస్‌లు, ప్లాంటేషన్ భూములు కొనుగోలు చేయడం నిషేధం.

## ప్రధాన నిబంధనలు

* చెల్లింపులు INRలో, అధికారిక బ్యాంకింగ్ మార్గాల ద్వారా (NRE/NRO/FCNR).
* కొనుగోలు, బదిలీ, వారసత్వం, బహుమతి—అన్నిటికీ RBI అనుమతి అవసరం లేదు.
* పాస్‌పోర్ట్ / OCI కార్డు, PAN, అడ్రస్ ప్రూఫ్, కాన్సులేట్ అటెస్ట్ చేసిన Power of Attorney అవసరం.
* కొన్ని దేశాల పౌరులకు (పాకిస్తాన్ మొదలైనవి) RBI అనుమతి తప్పనిసరి.

## చెల్లింపులు & రీప్యాట్రియేషన్

* NRE ద్వారా కొనుగోలు చేస్తే, అమ్మకపు ఆదాయం & అద్దె ఆదాయం రీప్యాట్రియేషన్‌కు అర్హం.
* గరిష్టంగా రెండు నివాస ఆస్తుల అమ్మకపు మొత్తం విదేశాలకు పంపవచ్చు.
* NRIలు హోమ్ లోన్ కూడా పొందవచ్చు.

## పన్ను ప్రయోజనాలు

* సెక్షన్ 80C కింద ప్రిన్సిపల్ రీపేమెంట్ మినహాయింపు.
* అద్దె ఆస్తిపై హోమ్ లోన్ వడ్డీపై పరిమితి లేని డిడక్షన్ (24(b)).
* స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, మునిసిపల్ పన్నులపై మినహాయింపులు.
* అద్దె ఆదాయంపై 30% స్టాండర్డ్ డిడక్షన్.

## ముగింపు

భారతదేశ చట్టాలు NRIలు మరియు OCIలు సురక్షితంగా రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెట్టేందుకు అనుకూలంగా ఉన్నాయి. FEMA మరియు ఆదాయపు పన్ను చట్టాలను పాటిస్తూ, సరైన డాక్యుమెంటేషన్ మరియు ప్రొఫెషనల్ సలహాతో పెట్టుబడులు పెట్టడం ఉత్తమం.

# ఉద్యోగాల కోసం విదేశాలకు - ఇక్కట్లలో మహిళ కార్మికులు



విదేశాల్లో ఉద్యోగాల కోసం వెళ్లే భారతీయుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఉద్యోగం కోసం విదేశాలకు వెళ్లాలనే ఆశ చాలామంది కి ఉంటుంది. అధిక వేతనాలు లభిస్తాయని, సుఖవంతమైన జీవనం గడపవచ్చని ఆశిస్తారు. వీరి ఆశలకు ఏజెంట్ల మాటలు రెక్కలు తెస్తాయి. కోటి ఆశలతో ఇంకా తమ జీవితం సెటిల్ అయిపోతుందని ఆనందపడుతూ విదేశాలకు చేరుకుంటారు. ఇలా వెళ్ళే వాళ్ళలో నిరక్షరాస్యులు కూడా ఉండటం సహజం . ముఖ్యంగా మహిళలు కొంత మంది ఇంట్లో పనిమనుషులుగా పనిచేయడానికి వెళ్తారు. ఏజెంట్లు తక్కువ పని ఎక్కువ జీతం అని చెప్తారు. కానీ అక్కడకు వెళ్ళాక పరిస్థితులు భిన్నంగా ఉంటాయి. చదువు తో పని లేదు. ఇంటి పని, వంట పనే అని ఏజెంట్లు చెప్తారు. వీసా, వసతి ఉచితమని హామీ ఇస్తారు. 30–40 వేల రూపాయలు జీతం లభిస్తుందని చెప్తారు. అయితే ఈ కలల ప్రయాణంలో దాగి ఉన్న చీకటిని వారు గ్రహించేసరికి చాలా ఆలస్యమవుతోంది. చదువు లేని వారు మాత్రమే కాదు, చదువుకున్న వారూ సైతం ఏజెంట్ల మాయ మాటలకు లోనవుతున్నారు. ముఖ్యంగా గల్ఫ్ దేశాలకు ఇంటి పనిమనుషులుగా (హౌస్‌మేడ్ / డొమెస్టిక్ వర్కర్స్) ఏజెంట్ల కల్లబొల్లి మాటలు నిజమని నమ్మి వెళ్తున్న వారికి కొన్ని సందర్భాలలో భద్రత కరువవుతోంది. ఏజెంట్లు చెప్పిన తేలికపాటి పని, 30–40 వేల రూపాయల జీతం, గౌరవప్రదమైన వ్యవహారం. ఇవన్నీ కొన్ని సందర్భాలలో కేవలం మాటలుగానే మిగులుతున్నాయి. . హౌస్‌మేడ్‌లుగా గల్ఫ్ దేశాలకు వెళ్లే మహిళలు ఎదుర్కొనే వాస్తవాలు అతి బాధాకరం, భయంకరం,


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678

ఒక్కో సంధర్భంలో మానవత్వాన్ని ప్రశ్నించేలా కూడా ఉంటున్నాయి.

కఫాలా వ్యవస్థలో పాస్‌పోర్ట్, వీసా అన్నీ యజమాని ఆధీనంలో ఉంటాయి. పాస్‌పోర్ట్ తిరిగి తీసుకోవాలంటే



## గల్ఫ్ దేశాల్లో మహిళా కార్మికుల సమస్యలు

ఒక ఇంట్లో పని చేయడానికి వెళ్లిన మహిళకు స్వేచ్ఛ, రక్షణ ఆశించిన విధంగా ఉండటం లేదు పాస్‌పోర్ట్‌ను యజమానులు స్వాధీనం చేసుకోవడం, రోజుకు 14–18 గంటల నిరంతర శ్రమ, విశ్రాంతి లేకపోవడం, జీతం నిలిపివేయడం—— ఇవి చాలా మందికి అనుభవమవుతున్న వాస్తవాలు. బయటకు వెళ్లే స్వేచ్ఛ లేక, మొబైల్ ఫోన్ ఉపయోగించనివ్వక, కుటుంబంతో మాట్లాడే అవకాశము లేక ఒంటరితనం, మానసిక ఒత్తిడి, ఆకలి, అనారోగ్య సమస్యలు... ఇవన్నీ ఎంతో ఆశతో విదేశాలకు వెళ్లిన మహిళల జీవితాల్లో కనిపిస్తుంటాయి.

'కఫాలా వ్యవస్థ' వంటి పాతకాలపు కార్మిక నియమనిబంధనలు ఇంకా కొన్ని దేశాలలో కొనసాగుతుండటం వల్ల కార్మికులపై నియంత్రణ ఎక్కువగా యజమానుల చేతుల్లోనే ఉంటుంది. విదేశాల్లో ఇబ్బందులకు గురవుతున్న మహిళలు ఇండియా కు తిరిగి వెళ్లిపోవాలనుకుంటే గల్ఫ్ దేశాల్లో యజమాని అనుమతి చాలా కీలకం, ఎందుకంటే అతని పర్మిషన్ తీసుకోవాలి. చాలా దేశాల్లో వీసా/ రెసిడెన్సీ రెన్యువల్ చేయడం, exit-permit/exit-visa పొందడం వంటి అత్యవసర కార్యక్రమాలు కూడా యజమాని యొక్క అనుమతి మీద ఆధారపడి ఉంటాయి.



మహిళా కార్మికులు యజమాని అనుమతి లేకుండా రావడం అనేది పూర్తిగా దేశం, ఉద్యోగం, చట్టపరమైన వీసా లేదా యజమాని వర్గంపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా యజమాని అనుమతి లేకుండా రావడం కష్టం. పాస్‌పోర్ట్‌ను యజమాని దగ్గర పెట్టుకోవడం అనేక దేశాల్లో చట్టరీత్యా నేరం. కార్మిక సంఘాలు దీనిని Forced Labour / Human Trafficking కింద పరిగణిస్తున్నారు. యజమాని ఆధీనంలో చిక్కుకున్న పరిస్థితిని భరించలేక భారతదేశానికి ఎలా తిరిగి రావాలో తెలియక, పాస్‌పోర్ట్ కూడా లేని పరిస్థితుల్లో ఏమి






చేయాలో అర్థంకాక అయోమయానికి గురైన స్థితిలో ఆ దేశంలోని భారత రాయబార కార్యాలయం కీలక పాత్ర పోషిస్తుంది. సంబంధిత మహిళ ఎంబసీని సంప్రదిస్తే ఆమెకు ఎంబసీ లో వసతి కల్పిస్తారు. పాస్‌పోర్ట్ యజమాని వద్ద ఉన్నా కూడా ఎమర్జెన్సీ సర్టిఫికెట్ (EC) జారీ చేస్తారు భారత్‌కు రాక కోసం విమాన టికెట్ బుకింగ్‌లో సహాయం చేస్తారు. ఈ ఎమర్జెన్సీ సర్టిఫికెట్ తాత్కాలిక ప్రయాణ పర్మిట్‌గా పనిచేస్తుంది.

### ఒక మహిళ యజమాని నుండి పారిపోయి ఎంబసీ ని ఆశ్రయిస్తే ...

యజమాని “absconding case"ని ఫైల్ చేస్తాడు. యజమాని పోలీసులకు లేదా మానవ వనరుల మంత్రిత్వశాఖకు (MOHRE) ఫిర్యాదు చేస్తాడు. కేసు నమోదు అయితే అరెస్ట్ అవ్వడానికి అవకాశం ఉంటుంది. దేశం విడిచి వెళ్లడానికి సమస్యలు రావచ్చు. దేశనిష్క్రమణ ఆర్డర్ వచ్చే అవకాశం ఉంటుంది. పాస్‌పోర్ట్ యజమాని వద్ద ఉంటే ఎంబసీ ఆ మహిళకు “emergency travel document (పాస్పోర్ట్ రీప్లేస్)" ఇస్తుంది. కానీ exit-visa / immigration clearance కోసం absconding case తొలగించాలి. ఒక absconding case ఉన్నప్పుడు పోలీసు విచారణ జరుగుతుంది. కోర్టుకు హాజరవ్వాల్సి ఉంటుంది. ఇమ్మిగ్రేషన్ హోల్డింగ్ సెంటర్‌లో (డిపోర్ట్ క్యాంప్) కొన్ని రోజులు–వారాలు ఉండాలి.జీ తాలు బాకీ ఉండి యజమాని ఇచ్చేందుకు నిరాకరిస్తే అప్పుడు కూడా ఎంబసీ, Labour ministry లో కేసు పెట్టాలి. ఇది కొన్నిసార్లు నెలలు పడుతుంది. యజమాని కోపంతో సెటిల్మెంట్ ఇవ్వకుండా ఆలస్యం చేస్తాడు. అయినప్పటికీ మహిళ ఎంబసీని ఆశ్రయించడమే సురక్షితం.




ఎంబసీ ద్వారా లభించే సేవలు : మహిళ ఎంబసీని ఆశ్రయిస్తే ఎంబసీ రక్షణ ఉంటుంది. యజమాని మహిళను తీసుకుపోవడానికి అనుమతి ఉండదు. absconding case cancel చేయడంలో ఎంబసీసహాయం చేస్తుంది. కొత్త పాస్‌పోర్ట్ లేదా ట్రావెల్ డాక్యుమెంట్ ఇస్తుంది. డిపోర్టేషన్ ఎగ్జిట్ కోసం అవసరమైన పేపర్ వర్క్ పూర్తిచేస్తుంది. మహిళా కార్మికురాలు ఇండియాకు చేరుకుంటుంది.

# హెల్ప్ లైన్ రిపోర్ట్

## 1st డిసెంబర్ to 31 st డిసెంబర్

ప్రవాసాంధ్రుల సంక్షేమం, భద్రత అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ. (APNRTS) ప్రపంచ దేశాల్లో ఉన్న ప్రవాసాంధ్రులకు వివిధ సేవలను అందిస్తూ, వారికి అండగా ఉంటోంది.

### ఏపిఎన్ఆర్టి సొసైటీ అందిస్తున్న వివిధ సేవలు:

* విదేశాల్లో మరణించిన వారి భౌతికకాయాల్ని విమానాశ్రయాల నుండి వారి స్వగ్రామాలకు తరలించడానికి – ఉచిత అంబులెన్స్ సర్వీస్
* విదేశాల్లో మరణించిన ప్రవాసాంధ్రుడి పై ఆధారపడిన కుటుంబానికి ఆర్థిక ఆసరా – ఎక్స్ గ్రేషియా (రూ 50,000)
* ప్రవాసాంధ్రులను స్వదేశానికి తీసుకురావటం (రీపాట్రియేషన్)
* ఆమ్నెస్టీ ప్రకటించినపుడు ప్రవాసులను స్వదేశానికి తీసుకురావడం
* యువతకు నైపుణ్యాలను పెంపుదలకు శిక్షణ ఇచ్చి విదేశాల్లో ఉద్యోగ కల్పన (ISDC)
* మృతదేహాల రవాణా ఖర్చులు
* విదేశాలకు వెళ్ళే వారికి అవగాహన కార్యక్రమాలు
* ప్రవాసాంధ్రుల సమస్యల పరిష్కారానికి ఏపిఎన్ఆర్టి సొసైటీలో 24/7 హెల్ప్ లైన్ మరియు ఎన్ఆర్ఐ గ్రీవెన్స్ సెల్.
* తిరుమల తిరుపతి మరియు ఇతర ప్రముఖ 7 దేవాలయాల దర్శన సేవలు వంటి సేవలతో పాటు మరెన్నో సేవలను ప్రపంచ దేశాల్లోని ప్రవాసాంధ్రులు ఉచితంగా అందిస్తోంది.
* ఇతర దేశాలకు ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్ళే వారికి విద్యావాహిని ద్వారా సహాయం
* వలసదారులకు ముందస్తు అవగాహనా సదస్సులు

### APNRTS 24/7 హెల్ప్ లైన్:

APNRTS 24/7 హెల్ప్ లైన్ ఈ డిసెంబర్ నెలలో 24/7 ప్రవాసాంధ్రుల నుండి వారి యొక్క సందేహాలు, సమస్యల పైన, 2252 కాల్స్ స్వీకరించింది. హెల్ప్ లైన్ ప్రవాసాంధ్రుల నుండి కాల్స్ స్వీకరిస్తూ, వారికి ఉన్న సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ, ప్రవాసాంధ్రుల నుండి కానీ / వారి కుటుంబం సభ్యులు, ప్రభుత్వ శాఖల నుండి, సామాజిక కార్యకర్తల నుండి, / ఇంకా ప్రజా ప్రతినిధుల నుండి వచ్చే ఫిర్యాదులు, అభ్యర్ధనలు స్వీకరిస్తూ, ఇలా వచ్చిన ఫిర్యాదులు, అభ్యర్ధనలను ఆయా దేశాల్లో ఉన్న APNRTS కో ఆర్డినేటర్లు సహకారంతో పరిష్కరిస్తూ, బాధిత కుటుంబ సభ్యులకి ఎప్పటికప్పుడు విషయాన్నితెలియజేస్తుంది.

ప్రవాసాంధ్రుల నుండి ఈ డిసెంబర్ నెలలో స్వీకరించిన కాల్స్ ఈ క్రింది విధంగా ఉన్నవి

| Total Calls Received – 2,252 | | |
|---|---|---|
| Incoming | Outbound | WhatsApp |
| 716 | 545 | 991 |

## ఉచిత అంబులెన్స్ సర్వీస్:

ఉపాధి కోసం ఇతర దేశాలకు వెళ్లి అక్కడ చనిపోయిన ప్రవాసాంధ్రుల మృతదేహాలను లేదా అనారోగ్యం తో ఇబ్బంది పడుతున్న ప్రవాసాంధ్రులను బాధితుల సొంత గ్రామాలకు ఉచిత అంబులెన్స్ సేవ ద్వారా చేరుస్తోంది APNRTS.




### ఈ డిసెంబర్ నెలలో అందించిన ఉచిత అంబులెన్స్ సేవలు:

| S. No | Deceased Person Place of residence | Place of arrival in India(Airport) | District |
|---|---|---|---|
| 1 | Kuwait | Chennai | YSR Kadapa |
| 2 | Kuwait | Hyderabad | Kakinada |
| 3 | Oman | Hyderabad | YSR Kadapa |
| 4 | UK | Hyderabad | Guntur |
| 5 | Uganda | Hyderabad | Guntur |
| 6 | Kuwait | Chennai | YSR Kadapa |
| 7 | Kuwait | Chennai | YSR Kadapa |
| 8 | Kuwait | Chennai | Chittoor |
| 9 | Qatar | hyderabad | Konaseema |
| 10 | Bahrain | hyderabad | Kakinada |
| 11 | Kuwait | Chennai | Annamayya |
| 12 | Kuwait | hyderabad | West Godavari |
| 13 | Kuwait | Chennai | YSR Kadapa |
| 14 | Kuwait | Bengaluru | Annamayya |
| 15 | Kuwait | Chennai | YSR Kadapa |
| 16 | Kuwait | Chennai | Annamayya |
| 17 | Kuwait | Chennai | Annamayya |
| 18 | UAE | Hyderabad | West Godavari |
| 19 | Oman | Hyderabad | West Godavari |
| 20 | Nigeria | Hyderabad | Guntur |
| 21 | USA | Hyderabad | NTR |
| 22 | Kuwait | Chennai | Annamayya |
| 23 | Kuwait | Chennai | Annamayya |
| 24 | Kuwait | Chennai | Annamayya |
| 25 | Kuwait | Chennai | YSR Kadapa |
| 26 | New Zealand | Hyderabad | West Godavari |
| 27 | Qatar | Hyderabad | Konaseema |
| 28 | Kuwait | Chennai | YSR Kadapa |
| 29 | Kuwait | Hyderabad | Kakinada |
| 30 | Kuwait | Hyderabad | Konaseema |
| 31 | Kuwait | Hyderabad | Konaseema |

# ప్రవాసాంధ్రుల సమస్యల పరిష్కారానికి కృషి

## » కో ఆర్డినేటర్ల సహాయంతో పరిష్కారం

* ఎంబస్సీ లకు ఇ మెయిల్స్ పంపించడం రాయడం ద్వారా సహాయం
* ప్రవాసాంధ్రుల అభ్యర్థనలను ఎంబస్సీలకు పంపుట మరియు పరిష్కరించుట.

ఏపీఎన్ఆర్టి సొసైటీ 24/7 హెల్ప్ లైన్ కు ప్రవాసాంధ్రుల నుండి, వారి కుటుంబ సభ్యుల నుండి ప్రభుత్వ శాఖల నుండి, సామాజిక కార్యకర్తల నుండి, ఇంకా ప్రజా ప్రతినిధుల నుండి వచ్చే ఫిర్యాదులు, అభ్యర్థనలను స్వీకరిస్తూ, ఇలా వచ్చిన ఫిర్యాదులు, అభ్యర్థనలను ఆయా దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలు, APNRTS కో ఆర్డినేటర్ల సహకారంతో పరిష్కరిస్తూ, బాధిత కుటుంబ సభ్యులకి ఎప్పటికప్పుడు విషయాన్ని తెలియజేస్తోంది.

ఈ డిసెంబర్ నెలలో ప్రవాసాంధ్రుల నుండి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం కోసం ఇమెయిల్ వ్రాసిన, పరిష్కరించబడిన వాటి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

### గ్రీవెన్స్ పరిష్కరించబడినవి

* స్వదేశానికి తిరిగి తీసుకురావడంకోసం వివిధ దేశాల నుండి వచ్చిన 11 అభ్యర్థనలను పరిష్కరించడం జరిగింది.
* మృతదేహాల రవాణాలో సహాయం కోరుతూ వివిధ దేశాల నుండి వచ్చిన 6 అభ్యర్థనలు రాగా ఆయా దేశాల ఎంబసీలతో APNRTS సమన్వయము చేసి మృతదేహాలను ఇండియాకి రప్పించడంతో పాటు వారి స్వస్థలాల వరకు APNRTS ఉచిత అంబులన్స్ సేవను అందించింది.

### పురోగతి లో ఉన్న గ్రీవెన్స్

* విదేశాల్లో చదువుకుని ఆంధ్రప్రదేశ్ లో డాక్టర్ గా పనిచేస్తున్న వారి విద్యా పూర్వాపరాల ధృవీకరణ కోసం మెయిల్(6) రాయడం జరిగింది.
* కువైట్ కు వెళ్లి కనపడకుండా పోయిన వ్యక్తి ఆచూకీ తెలుసుకోవడంలో సహాయం కోరుతూ వచ్చిన అభ్యర్థన(1) పై కువైట్ లోని భారత రాయబార కార్యాలయానికి APNRTS మెయిల్ రాసింది.
* యు కె లో జైలు లో ఉన్న వ్యక్తి విడుదల కోసం సామజిక కార్యకర్త కృషి చేస్తున్నారు.
* సింగపూరు లో ఒక కేస్ లో అరెస్టయిన వ్యక్తి ని ఇండియా కు రప్పించవలసినదిగా కోరుతూ వచ్చిన కేసు ను సామాజిక కార్యకర్త పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నారు.
* స్వదేశానికి తిరిగి తీసుకురావడంకోసం వివిధ దేశాల నుండి వచ్చిన 24 అభ్యర్థనల పరిష్కారానికి కృషి జరుగుతోంది.
* మృతదేహాల రవాణాలో సహాయం కోరుతూ వివిధ దేశాల నుండి 2 అభ్యర్థనలు రాగా ఆయా దేశాల ఎంబసీ లతో APNRTS సమన్వయము చేసి మృతదేహాలను ఇండియాకి రప్పించడానికి కృషి జరుగుతోంది.
* యు ఎ ఈ, చైనా, వెస్ట్ ఆఫ్రికా దేశాలకు వెళ్లి తప్పిపోయిన వ్యక్తుల ఆచూకీ కోసం ప్రయత్నం జరుగుతోంది.

# ప్రవాసాంధ్ర భరోసా బీమా (PBB) - APNRTS ఇన్సూరెన్స్ స్కీమ్

» <u>రోజుకు అర్ధ రూపాయితో రూ.10 లక్షల బీమా</u>

» <u>ప్రవాసాంధ్ర భరోసా బీమాతో కుటుంబానికి కొండంత ధీమా</u>

ప్రవాసాంధ్రుల సంక్షేమం, అభివృద్ధి, భద్రత కోసం ఏపీఎన్నార్టీఎస్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు "ప్రవాసాంధ్ర భరోసా బీమా" పథకాన్ని అందిస్తోంది. రోజుకు కేవలం 55 పైసలు చెల్లిస్తే చాలు రూ. 10 లక్షల రూపాయిల విలువైన ప్రమాద బీమా పొందవచ్చు.

'ఇది కేవలం బీమా కాదు ప్రవాసాంధ్రులకు, వారి కుటుంబాలకు కొండంత ధీమా'

## బీమా పొందేందుకు అర్హతలు:

18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలి

## బీమా ప్రీమియం:

ఉద్యోగులు/వలస కార్మికులు - 3 సంవత్సరాలకు కేవలం రూ.590/-

విద్యార్థులు - ఒక సంవత్సరానికి కేవలం రూ.218/-

## ఈ బీమా వల్ల కలిగే ప్రయోజనాలు:

* బీమా తీసుకున్నవ్యక్తి ప్రమాదవశాత్తూ మరణించినా లేదా ప్రమాదం వల్ల శాశ్వత అంగ వైకల్యం కలిగినా రూ.10 లక్షల ఆర్థిక సాయం
* ప్రమాదవశాత్తూ మరణించినవారి భౌతికకాయాన్ని స్వదేశానికి తరలించేందుకు లేదా ప్రమాదవశాత్తూ అంగవైకల్యం కలిగిన వ్యక్తి స్వదేశానికి వచ్చేందుకు ఒక సహాయకుడితోపాటు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు
* ప్రమాదవశాత్తూ మరణించిన లేదా శాశ్వత అంగ వైకల్యం కలిగినవారి కుటుంబసభ్యులకు ఆసుపత్రి ఖర్చుల క్రింద బీమా కాలపరిమితి వరకు సంవత్సరానికి 50 వేల రూపాయల వరకు చెల్లింపు
* ప్రమాదవశాత్తూ గాయపడిన వ్యక్తికి లేదా అనారోగ్యం వలన చికిత్సకు అయ్యే ఆసుపత్రిఖర్చులకు లక్ష రూపాయల వరకు చెల్లింపు
* ప్రమాదవశాత్తూ గాయపడిన వ్యక్తి లేదా అనారోగ్యం వల్ల ఉద్యోగం చేయడానికి అనర్హుడిగా గుర్తించిన వ్యక్తికి ఒక సహాయకుడితో కలిపి స్వదేశం వచ్చేందుకు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు
* బీమా చేయబడిన ప్రవాసాంధ్ర మహిళలకు(ఉద్యోగులు) బీమా కాలపరిమితిలో సాధారణ ప్రసూతి, ఆసుపత్రి ఖర్చుల క్రింద రూ.35 వేలు లేదా సిజేరియన్ ఆపరేషన్, ఆసుపత్రి ఖర్చుల కోసం రూ.50 వేలు చెల్లింపు. అయితే, పాలసీ బాండ్ జారీ చేసిన తేదీ నుండి కనీసం 9 నెలల వ్యవధి ఉంటేనే ఈ ప్రయోజనం పొందగలరు.
* ఉద్యోగ సమయంలో కంపెనీ యాజమాన్యంతో ఏవైనా సమస్యలు వస్తే ఆ సమస్యల పరిష్కారానికి అయ్యే న్యాయపరిష్కార ఖర్చుల కోసం 45 వేలరూపాయల వరకు చెల్లింపు


info@apnrts.com www.apnrts.ap.gov.in /APNRTSOCIETY /APNRTSOfficial 24/7 APNRTS హెల్ప్‌లైన్ +91 863 2340678 +91 85000 27678

## విద్యార్థులకు లభించే ప్రయోజనాలు:

* బీమా తీసుకున్న విద్యార్థి ప్రమాదం వలన మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం కలిగినా 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం
* ప్రమాదవశాత్తూ మరణించిన విద్యార్థి భౌతికకాయాన్ని స్వదేశానికి తరలించేందుకు లేదా ప్రమాదవశాత్తూ అంగవైకల్యం కలిగిన విద్యార్థిని స్వదేశానికి వచ్చేందుకు ఒక సహాయకుడితోపాటు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు
* ప్రమాదవశాత్తూ గాయపడిన విద్యార్థికి లేదా అనారోగ్యం వలన చికిత్స పొందే విద్యార్థికి అయ్యే ఆసుపత్రి ఖర్చులకు లక్ష రూపాయల వరకు చెల్లింపు
* ప్రమాదవశాత్తూ గాయపడి అనారోగ్యం వల్ల చదువు కొనసాగించేందుకు అనర్హుడిగా గుర్తించిన విద్యార్థికి ఒక సహాయకుడితో కలిపి స్వదేశం వచ్చేందుకు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు

## కావాల్సిన పత్రాలు:

* పాస్ పోర్ట్ ముందు పేజీ
* పాస్ పోర్ట్ వెనుక పేజీ
* ఫారిన్ రెసిడెన్స్ ప్రూఫ్ (వీసా /సివిల్ ఐడీ/ ఆఫర్ లెటర్)

మరిన్ని వివరాల కోసం ఏపీఎన్నార్టీఎస్ 24/7 హెల్ప్లైన్ ను సంప్రదించండి

ఫోన్ నంబర్:
+91 863 2340678
వాట్సాప్:
+91 85000 27678
ఈ-మెయిల్: insurance@apnrts.com
పీబీబీ-రిజిస్ట్రేషన్/నమోదు: https://apnrts.ap.gov.in/insurance

## గమనిక:

ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో ప్రవాసాంధ్రుల కోసం ప్రత్యేకంగా ఈ బీమా పథకాన్ని రూపొందించారు. ఏపీ ప్రభుత్వం అందిస్తున్న ఇతర సంక్షేమ పథకాలపై ఈ బీమా పథకం ఎటువంటి ప్రభావం చూపదు. ఈ పథకంలో చేరిన వారి కుటుంబ సభ్యులకు ఏపీ ప్రభుత్వం అందించే పథకాలు యథావిధిగా వస్తాయి. ఎటువంటి అపోహలు వద్దు.

**ప్రవాసాంధ్ర భరోసా బీమా నమోదు వివరాలు**

| వివరాలు | ఉద్యోగుల సంఖ్య | విద్యార్థుల సంఖ్య | మొత్తం |
|---|---|---|---|
| పీబీబీ-24 నవంబరు 2025 నుంచి 31 డిసెంబరు 2025 వరకు ప్రవాసాంధ్ర భరోసా బీమా నమోదు/రిజిస్ట్రేషన్ వివరాలు | 2918 | 412 | 3330 |

**ఆలస్యం, అమృతం, విషం అన్నారు పెద్దలు! ప్రవాసాంధ్రులారా...ఇంకెందుకు ఆలస్యం?**
**ఈ రోజే ప్రవాసాంధ్ర బీమా పథకంలో చేరండి...మీకు తెలిసిన వారినీ చేర్పించండి!**

NRT
AP Non Resident Telugu Society

NRT
AP Non Resident Telugu Society

# ప్రవాసాంధ్ర భరోసా బీమా

- ప్రవాసాంధ్రుల సంక్షేమం, అభివృద్ధి, భద్రతలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం APNRT Society ద్వారా అందిస్తున్న పథకం "ప్రవాసాంధ్ర భరోసా బీమా'
- 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, ఉద్యోగులు లేదా వలస కార్మికులు 3 సంవత్సరాలకు కేవలం 590/- రూపాయలు.... విద్యార్థులు అయితే ఒక సంవత్సరానికి కేవలం 218/- రూపాయలు చెల్లించి ఈ బీమా పొందవచ్చు.
- ఈ బీమా తీసుకున్న వ్యక్తి ప్రమాదం వలన మరణించినా, శాశ్వత అంగవైకల్యం కలిగినా 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం.
- ప్రమాదం వలన సంభవించే గాయాలు, అనారోగ్యం చికిత్సకు అయ్యే హాస్పిటల్ ఖర్చులకు లక్ష రూపాయిలు వరకు....
- బీమా తీసుకున్న మహిళా ఉద్యోగులకు ప్రసూతి హాస్పిటల్ ఖర్చులకు 50 వేల రూపాయిలు వరకు....

మరెన్నో ప్రయోజనాలు....



కావాల్సిన పత్రాలు డాక్యుమెంట్స్ : పాస్‌పోర్ట్ ఫ్రంట్ పేజీ, పాస్‌పోర్ట్ బ్యాక్ పేజీ, ఫారిన్ రెసిడెన్స్ ప్రూఫ్ (వీసా లేదా సివిల్ ఐడీ లేదా అకామా లేదా ఆఫర్ లెటర్).

Scan & Login for PBB Registration

మరిన్ని వివరాలకు : APNRTS 24/7 హెల్ప్ లైన్ నెంబర్ +91 863 2340678 , వాట్సాప్ నెంబర్ +91 8500027678, insurance@apnrts.com ను సంప్రదించగలరు.


N₹T
AP Non Resident Telugu Society
Pravasandhra Bharosa Bima
Insurance policy for Telugu Students Worldwide is at
218/- only for 1 year
(Age group in between 18-60 old)
The Government of Andhra Pradesh, through APNRT Society, has launched the Pravasandhra Bharosa Bima (PBB) scheme to ensure safety and support for AP students studying overseas.
Benefits for Students:
1. Accidental Death / Permanent Disability: ₹10,00,000 coverage for accidental death or permanent disability while studying abroad.
2. Airfare Reimbursement (Insured / Dead Body + Attendant): Economy class airfare for the insured or mortal remains, plus one attendant, in case of accidental death or permanent disability.
3. Medical Expenses: Up to ₹1,00,000 per policy period due to accidental injuries (maximum ₹50,000 per hospitalization – valid worldwide).
4. Airfare Reimbursement (If Medically Unfit): One-way airfare to India if the insured becomes medically unfit due to an accident and cannot continue studies.
Required Documents: For Employees / Migrant Workers & Students:
• Passport (Front & Back); Andhra Pradesh Address Proof
• Visa / Work Permit / Employment Proof/ Offer Letter / Education Proof
PBB
Scan & Login for PBB Registration
For Enquiry : APNRTS 24/7 - Helpline Number +91 863 2340678,
Whatsapp Number : +91 8500027678, Email us at : insurance@apnrts.com

# ప్రవాసాంధ్రులారా!

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూములపై పునఃసర్వే నిర్వహిస్తోంది.

భూ పునఃసర్వే (Resurvey) లో పాత సర్వే పద్ధతుల స్థానంలో, ఆధునిక పరికరాలు, డిజిటల్ మ్యాపులతో, భూమిని మళ్లీ కొలవడం జరుగుతుంది. పాత రికార్డుల్లో ఉన్న తప్పులు సరిదిద్దడానికి, సరిహద్దులు స్పష్టంగా చూపించడానికి, భూమి వివాదాలు తగ్గించడానికి, అన్ని భూమి వివరాలను డిజిటల్‌గా చేయడానికి ఈ సర్వే జరుగుతోంది. ప్రవాసాంధ్రులు తమ భూమి విషయాలకు సంబంధించి రికార్డులు సరి చూసుకోవాలి. మీ భూమి Webland (1-B / RoR)లో ఎలా ఉంది? సర్వే నంబర్, విస్తీర్ణం సరైందా? మీ మొబైల్ నంబర్ & చిరునామా అప్డేట్‌లో ఉన్నాయా? ప్రతి విషయాన్ని కూలంకషంగా తెలుసు కోవలసిందిగా మనవి.



### మీరు తప్పక చేయాల్సినది :

ప్రభుత్వం నుండి మీకు ఎలాంటి నోటీసులు వచ్చినా వెంటనే స్పందించండి. మీరు విదేశాల్లో ఉన్నా మీ భూమి హక్కులు పోవు. పునఃసర్వేను నిర్లక్ష్యం చేయవద్దు. సరైన సమయంలో స్పందిస్తే సమస్య ఉండదు.

# ప్రవాసాంధ్రులకు సూచన

**అనధికార భవనాలను చట్టబద్ధం చేసుకునే అవకాశం – BPS 2025**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం Building Penalisation Scheme – 2025 ప్రకటించింది. 1985 జనవరి 1 నుంచి 2025 ఆగస్టు 31 వరకు అనుమతి లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా కట్టిన భవనాలను చట్టబద్ధం చేసుకోవచ్చు. వర్తించే ప్రాంతాలు: మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, UDA ప్రాంతాలు (అమరావతి క్యాపిటల్ ఏరియాకు వర్తించదు)




**దరఖాస్తు విధానం:** పూర్తిగా ఆన్లైన్ www.bps.ap.gov.in దరఖాస్తు చేయకపోతే సీజ్ / కూల్చివేత చర్యలు ఉంటాయి. ఇది చివరి అవకాశం – వెంటనే దరఖాస్తు చేయండి.


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678

# ప్రముఖ దేవాలయాల దర్శనాలు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 8 ప్రముఖ పుణ్య క్షేత్రాల్లో దర్శనం చేసుకోవాలనుకునే ప్రవాసాంధ్రులు తమ అభ్యర్థన(టెంపుల్ ట్రావెల్)ను APNRTS https://www.apnrts.ap.gov.in/ వెబ్ సైట్ లో రిజిస్టర్ చేస్తే మీ తీర్థయాత్రలను మీ అవసరాలకు తగిన విధంగా షెడ్యూల్ చేసి ఏపిఎన్ఆర్టిఎస్ సహాయపడుతుంది. 8 పుణ్య క్షేత్రాల వివరాలు చిత్తూరు జిల్లాలోని తిరుమల తిరుపతి దేవస్థానం, శ్రీకాళహస్తి వద్ద శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆలయం, కాణిపాకం స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి ఆలయం, విశాఖపట్నం సమీపంలో ఉన్న సింహాచలం ఆలయం, తూర్పు గోదావరి జిల్లాలోని అన్నవరం లోని శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయం, విజయవాడలోని ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గమ్మ ఆలయం, శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆలయం, ద్వారకా తిరుమల లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం.

దేవాలయ దర్శన సేవలు (Temple Travel)-డిసెంబర్ 2025

| ఆలయం | అభ్యర్థనలు | యాత్రికులు |
|---|---|---|
| తిరుమల తిరుపతి దేవస్థానం (TTD) | 165 | 569 |
| శ్రీకాళహస్తి | 5 | 19 |
| కాణిపాకం | 6 | 26 |
| ఇంద్రకీలాద్రి | 8 | 26 |
| అన్నవరం | 4 | 9 |
| ద్వారకా తిరుమల | 3 | 10 |
| సింహాచలం | 2 | 4 |
| శ్రీశైలం | 9 | 43 |
| మొత్తం | 202 | 706 |

## సేవల మొత్తం సారాంశం

| సేవ విభాగం | డిసెంబర్–2025 |
|---|---|
| హెల్ప్‌లైన్ కాల్స్ | 2,252 |
| MRC ఫిర్యాదులు | 58 |
| ఉచిత అంబులెన్స్ సేవలు | 31 |
| దేవాలయ దర్శన యాత్రికులు | 706 |

# ఏపీ పోలీస్ NRI సెల్ - APNRTSకు చెందిన అధికారిక విభాగం

ప్రవాసాంధ్రుల (NRI / Non-Resident Telugus) సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖలో, APNRTS తో అనుసంధానంగా పనిచేసే ప్రత్యేక విభాగం ఏపీ పోలీస్ NRI సెల్

* APNRTS – ప్రవాసాంధ్రుల సంక్షేమానికి నోడల్ ఏజెన్సీ
* AP పోలీస్ NRI సెల్ – చట్టపరమైన చర్యలు అమలు చేసే విభాగం
* ప్రవాసాంధ్రుల ఫిర్యాదులు APNRTS ద్వారా స్వీకరించి అవసరమైతే పోలీస్ చర్యల కోసం NRI సెల్‌కు పంపబడతాయి
* APNRTS = సమన్వయం & మార్గనిర్దేశం చేస్తుంది. AP Police NRI Cell = చట్ట అమలు & విచారణ చేస్తుంది.

AP పోలీస్ NRI సెల్ ప్రధాన విధులు : విదేశాల్లో ఉన్న ఆంధ్రులపై జరిగిన మోసాలపై విచారణ, అక్రమ ఏజెంట్లు, నకిలీ రిక్రూట్మెంట్ కేసులపై చర్యలు,ప్రవాసాంధ్రుల ఆస్తి, కుటుంబ, ఆర్థిక వివాదాలపై పోలీస్ సహాయం, APNRTS, MEA, PoE, CIDలతో సమన్వయం

ప్రవాసాంధ్రుడికి సమస్య వస్తే → APNRTSకు ఫిర్యాదు →చట్టపరమైన చర్య అవసరమైతే → AP Police NRI సెల్ రంగంలోకి దిగుతుంది.

# AP Investment Safety & Security Cell

## 1. Case Details – December

**Section / Department: APNRI Cell**

| Category | No. of Cases |
|---|---|
| Land Grabbing Disputes | 6 |
| Marital / Cheating | 11 |
| Others | 8 |
| Total Cases Received | 25 |

## 2. Action Taken – December

| Status | No. of Cases |
|---|---|
| Under Investigation | 24 |
| Petition Pending at Court | 0 |
| Resolved | 1 |
| Details Required from Petitioner | 0 |
| Total Cases | 25 |


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678

## 3. Country-wise Case Distribution

| S. No. | Country | Total Cases |
|---|---|---|
| 1 | USA | 8 |
| 2 | Singapore | 3 |
| 3 | Canada | 2 |
| 4 | Middle East | 6 |
| 5 | UK | 2 |
| 6 | India | 4 |
| Total | | 25 |

## 4. Action Taken-Department-wise

| Action | No. of Cases |
|---|---|
| Informed to Revenue Authorities | 2 |
| Informed to Local Police | 22 |
| Handling by CID (NRI Cell) | 0 |
| Others (Intelligence, Municipal Authorities, APNRT, Labour Dept., RDO, RERA, Civil Court Advice, etc.) | 0 |
| Details Required from Petitioner | 0 |
| Resolved | 1 |
| Cases Pending in Court | 0 |
| To Settle with Elders | — |
| Grand Total for November | 25 |

Andhra Pradesh is not just a geographical region — it is a celebration of heritage, flavors, art, devotion, wisdom, and timeless culture. From traditional cuisines that remind us of home, to ancient art forms that speak history, to inspiring literary legends and spiritual celebrations — the essence of Andhra lives in every emotion, every tradition, and every story.

This December edition brings you a beautiful blend of Andhra's culinary pride, artistic excellence, festive greetings, cultural wisdom, literary legacy, and spiritual significance — curated specially for Telugu people across the world.

# కళా వారసత్వం - కలంకారి (Kalamkari)

» భారతీయ సంస్కృతి కథను వస్త్రాలపై చిత్రించే అద్భుత కళ

» ఆంధ్రప్రదేశ్ — కలంకారి కళకు నిలయం

భారతదేశపు కళా సంపదలో శాశ్వతంగా మెరిసే పేరు – కలంకారి.

కాలం మారినా, ఫ్యాషన్ ధోరణులు మారినా, ప్రకృతి రంగులతో, చేతి కళతో రూపుదిద్దుకున్న ఈ సంప్రదాయ కళ నేటికీ తన ప్రాముఖ్యతను నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతోంది.

కలంకారి కేవలం వస్త్రం కాదు... అది ఒక కథ, ఒక సంస్కృతి, తరతరాలుగా కొనసాగుతున్న జీవంత వారసత్వం

కలంకారి అంటే 'కలం' + 'కారి' = కలంకారి అంటే కలంతో సృష్టించిన కళ.





info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678

ప్రకృతి ఆధారిత రంగులతో, చేతితో చిత్రలేఖనం చేసి తయారయ్యే ఈ వస్త్రకళ భారతదేశానికి చెందిన అత్యంత ప్రాచీన హస్తకళలలో ఒకటి. చరిత్రకారుల అంచనా ప్రకారం కలంకారి కళకు సుమారు 3000 సంవత్సరాల చరిత్ర ఉంది. పూర్వకాలంలో రామాయణం, మహాభారతం, భాగవతం వంటి ఇతిహాసాలను, చదవలేని ప్రజలకు చిత్రాల ద్వారా వివరించేందుకు, వస్త్రాలనే ఒక దృశ్య గ్రంథంగా ఉపయోగించేవారు అందుకే కలంకారి ఒక కళ మాత్రమే కాదు, అది ఒక కథా మాధ్యమం. కలంకారి కళకు ఆంధ్రప్రదేశ్ పుట్టినిల్లు. శ్రీకాళహస్తి, మచిలీపట్నం ఈ రెండు ప్రాంతాలు కలంకారి కళకు ప్రత్యేక గుర్తింపునిచ్చాయి.ఒక్క కలంకారీ వస్త్రం తయారవ్వాలంటే 15 – 20 దశలు, 20 – 30 రోజుల శ్రమ అవసరం. నేడు కలంకారి వేలాది కళాకార కుటుంబాలకు ఉపాధి, గ్రామీణ మహిళలకు ఆర్థిక స్వావలంబన, భారతీయ హస్తకళలకు గ్లోబల్ గుర్తింపు. చీరలు, చున్నీలు, డ్రెస్ మెటీరియల్, కర్టెన్లు, వాల్ హ్యాంగింగ్స్ వరకు కలంకారి ఇప్పుడు అంతర్జాతీయ ఫ్యాషన్ వేదికలపైనూ మెరిసిపోతోంది.





## రెండు ప్రధాన కలంకారి శైలులు

### శ్రీకాళహస్తి కలంకారి:

పూర్తిగా చేతితో గీసే చిత్రాలు, దేవతలు, ఇతిహాస కథలు, ఆలయ సంప్రదాయానికి దగ్గరగా ఉండే శైలి

### మచిలీపట్నం కలంకారి :

చెక్క ముద్రలు (బ్లాక్స్) ద్వారా డిజైన్లు, పుష్పాలు, జ్యామితీయ ఆకృతులు, వ్యాపార, ఎగుమతి రంగంలో ప్రాచుర్యం

కలంకారి ప్రత్యేకత ఏమిటంటే ఇందులో వాడే రంగులన్నీ ప్రకృతి నుంచే రావడం.

* ఎరుపు – చెక్క బెరడు, మంజిష్ఠ
* నలుపు – ఇనుము తుప్పు + చెరకు
* పసుపు – పసుపు కందు
* నీలం – ఇండిగో మొక్క

**కలంకారి ఒక వస్త్రం కాదు, అది మన చరిత్రకు అద్దం, మన సంస్కృతికి గర్వకారణం. ఈ కాలాతీత కళను కాపాడుకోవడం, తదుపరి తరాలకు అందించడం,మనందరి బాధ్యత.**

# తెలుగు సాహిత్యానికి వెలుగుదీపం – పింగళి నాగేంద్రరావు




తెలుగు సాహిత్య ప్రపంచంలో పింగళి నాగేంద్రరావు పేరు ఒక దీపంలా, ఒక దిశానిర్దేశకుడిలా నిలిచిపోతుంది. సరళత, సౌందర్యం, భావోద్వేగం, లోతైన ఆలోచనల సమ్మేళనమే ఆయన సాహిత్యం.ఆయన రచనలు కేవలం పుస్తకాలలోనే కాదు–ప్రజల హృదయాల్లో, వారి జీవన అనుభవాల్లో, వారి సాంస్కృతిక గుర్తింపులో శాశ్వతంగా స్థానం సంపాదించుకున్నాయి.

### ప్రజల భాషలో పుట్టిన సాహిత్యం:

పింగళి సాహిత్య ప్రత్యేకత అది ప్రజల భాషలో ఉండటం. భారమైన పదాలు కాదు, బలమైన భావాలు ఆయన ఆయుధాలు.సాధారణ మనిషి జీవితం, ఆనందం–బాధ, ఆశ–నిరాశ అన్నీ ఆయన రచనల్లో సహజంగా ప్రతిబింబిస్తాయి. అందుకే ఆయన రచనలు చదువుతుంటే అవి మన కథలానే అనిపిస్తాయి.

### భావావేశానికి సాహిత్య రూపం:

ప్రేమ, త్యాగం, బాధ, మౌనం, ఆశ ఈ భావాలన్నింటికీ పింగళి కలం ఒక సున్నితమైన స్పర్శను ఇచ్చింది.ఆయన రచనలు ఉపదేశంలా కాకుండా, స్నేహితుడి మాటలాగా హృదయాన్ని తాకుతాయి.

### తెలుగు సంస్కృతికి బలం:

పింగళి నాగేంద్రరావు సాహిత్యం తెలుగు భాషకే కాదు — తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, విలువలకు ఒక బలమైన పునాదిగా నిలిచింది. మారుతున్న కాలంలోనూ మన భాష అందాన్నిమన సాంస్కృతిక గుర్తింపును ఆయన రచనలు కాపాడాయి.

### శాశ్వతమైన వారసత్వం

పింగళి నాగేంద్రరావు ఒక రచయిత మాత్రమే కాదు తరతరాలకు ప్రేరణ, తెలుగు సాహిత్యానికి శాశ్వత దీపం, కాలం మారినా, తరాలు మారినా ఆయన సాహిత్యం మాత్రం కాలాతీతంగా వెలుగుతూ ఉంటుంది.ఆయన సాహిత్య వారసత్వం మన భాషకు గర్వకారణం, మన హృదయాలకు శాశ్వత స్మృతి.



### ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు

## క్రిస్మస్ శుభాకాంక్షలు

ప్రేమ, శాంతి మరియు ఐక్యతకు ప్రతీక అయిన క్రిస్మస్ పర్వదినాన్ని సందర్భంగా చేసుకొని, ఆంధ్రప్రదేశ్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ పండుగ కాలం ప్రతి ఇంటికి ఆనందం, ఆశ మరియు సామరస్యాన్ని తీసుకురావాలని ఆకాంక్షిద్దాం.

### తెలుగు సామెతలు

## తరతరాల జ్ఞాన సంపద

తెలుగు సామెతలు మన సంస్కృతిలో నిక్షిప్తమైన అమూల్యమైన జీవన పాఠాలు. తరతరాలుగా వచ్చిన ఈ సామెతలు నేటి జీవితానికి కూడా మార్గదర్శకంగా నిలిచి, విలువలు, క్రమశిక్షణ మరియు మానసిక బలాన్ని పెంపొందిస్తాయి.







### ఆంధ్ర ప్రత్యేక రుచి -

## చింతకాయ తొక్కు పచ్చడి

### ఆంధ్ర రుచి... ఇంటి జ్ఞాపకం

చింతకాయ తొక్కు పచ్చడి కేవలం ఒక పచ్చడి మాత్రమే కాదు — అది ఆంధ్రప్రదేశ్ యొక్క అసలైన రుచిని ప్రతిబింబించే అనుభవం. పచ్చి చింతకాయ, సుగంధ ద్రవ్యాలు మరియు సంప్రదాయ పద్ధతులతో తయారు చేసే ఈ పచ్చడి ఆకలిని పెంచుతుంది, జీర్ణక్రియకు సహాయపడుతుంది, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది, పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు ప్రతి భోజనానికి ప్రత్యేకమైన రుచిని అందిస్తుంది. ఈ పుల్లని రుచిని ఒక చెంచా తింటేనే ప్రతి తెలుగు హృదయానికి ఇంటి జ్ఞాపకాలు, బాల్యస్మృతులు మరియు అమ్మ ప్రేమ తక్షణమే గుర్తుకు వస్తాయి.


NRT
AP Non Resident Telugu Society
ప్రవాసాంధ్రులకు ఆత్మీయ విజ్ఞప్తి
ప్రవాసాంధ్రులందరూ APNRT సభ్యత్వం తీసుకోండి , అందరూ తీసుకునేలా ప్రోత్సహించండి .
APNRT సభ్యత్వం తీసుకుంటే మీరు పొందే సేవలు
1. 8 ప్రముఖ పుణ్యక్షేత్రాల(టి టి డి తో సహా) సందర్శన సేవలు.
2. ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకం .
3. విదేశాల్లో ఇబ్బందుల్లో ఉన్నవారికి స్వదేశానికి సహాయం .
4. విదేశాల్లో మరణించిన వారికి ఉచిత అంబులెన్స్ సేవ .
5. ఎక్స్‌గ్రేషియా ఆర్థిక సహాయం - రూ.50,000 .
6. 24 / 7 అత్యవసర హెల్ప్‌లైన్ & రెస్క్యూ సపోర్ట్ .
7. పాస్‌పోర్ట్ - వీసా మార్గదర్శకాలు .
8. ఏపీ CID - ఇన్వెస్ట్‌మెంట్ సేఫ్టీ & సెక్యూరిటీ సెల్
ఏపీఎన్ఆర్ఐ సమస్యల పరిష్కార సెల్ (భూమి
మరియు వైవాహిక సమస్యలు) .
9. ఇన్వెస్ట్‌మెంట్ & స్టార్టప్‌లకు ప్రభుత్వ సమన్వయం .
ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆంధ్రుల భద్రత, సంక్షేమం , గౌరవం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విశ్వసనీయ సంస్థ APNRT.
విదేశాల్లో ఉద్యోగం, వ్యాపారం, చదువు లేదా నివాసం - ఏ అవసరం వచ్చినా సహాయం, సమాచారం, భరోసా అందిస్తుంది.
మరిన్ని వివరాలకు : APNRTS 24/7 హెల్ప్ లైన్ నెంబర్ +91 863 2340678 ,
వాట్సాప్ నెంబర్ +91 8500027678, support@apnrts.com ను సంప్రదించగలరు.


NRT
AP Non Resident Telugu Society
ప్రవాసాంధ్రులకు గుడ్ న్యూస్
1. APNRT సొసైటీ ద్వారా ప్రవాసాంధ్రులకు తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయం దర్శనాల కేటాయింపు పెంపుకు టీటీడీ ఆమోదం .
2. రోజుకు 100 మంది ప్రవాసాంధ్రులకు దర్శన అవకాశం .
3. APNRTసొసైటీ వెబ్ సైట్ ద్వారా బుక్ చేసుకోవాలి .
4. 50 వి ఐ పి బ్రేక్ దర్శనాలు , 50 SED ( Special Entry Darshan ) దర్శనాలు .
5. కనీసం 72 గంటల ముందుగా దర్శనం కోసం అభ్యర్థన తప్పనిసరి .
6. APNRT ద్వారా దర్శన సేవ కేవలం ఆంధ్రులకు( NRT ) మాత్రమే .
7. ప్రవాసాంధ్రులు, వారి యొక్క తల్లితండ్రులు/ అత్త మామలు/భార్య లేక భర్త, పిల్లలు అర్హులు.
https://apnrts.ap.gov.in/ Helpline: 8500027678 / 0863-2340678



NRT
AP Non Resident Telugu Society



# భారత్‌లోను E-పాస్‌పోర్ట్‌లు పూర్తి స్థాయిలో ప్రారంభం




## E-పాస్‌పోర్ట్ ప్రత్యేకతలు

1. RFID చిప్‌లో బయోమెట్రిక్ డేటా.
2. అధిక భద్రత-పాస్‌పోర్ట్ నకిలీ అవ్వడం దాదాపు అసాధ్యం.
3. వేగవంతమైన ఇమిగ్రేషన్.
4. ఎంబసీ/కాన్సులేట్ ల లో ప్రవాసాంధ్రులు ఈ సేవలు వేగంగా పొందగలరు. తరచూ ప్రయాణించే వారికి బేస్ట్ - పేజ్ ఎక్స్‌టెన్షన్ అవసరం తగ్గుతుంది.
5. భారతదేశానికి తిరిగి వచ్చినప్పుడు ఫాస్ట్ క్లియరెన్స్.
6. ప్రపంచవ్యాప్తంగా డేటా ప్రామాణికతను వెంటనే చెక్ చేయగలరు.
7. డిజిటల్ యుగానికి సరిపోయే ఆధునిక ఐడెంటిటి.
8. డిజిటల్ సర్విసెస్, AI బాట్స్, UPI ఇంటిగ్రేషన్.
9. నవంబర్ 12, 2025నుండి దేశవ్యాప్తంగా అన్ని PSK/POSK లు & విదేశీ రాయబార కార్యాలయాల్లో అమలు.

## అప్లై విధానం

సాధారణ పాస్‌పోర్ట్‌లాగే Passport Seva Portal ద్వారా, మరిన్ని వివరాలకు https://www.passportindia.gov.in/psp

మరిన్ని వివరాలకు : APNRTS 24/7 హెల్ప్ లైన్ నెంబర్ +91 863 2340678,
వాట్సాప్ నెంబర్ +91 8500027678, support@apnrts.com ను సంప్రదించగలరు.



NRT
AP Non Resident Telugu Society

# SCAN Here for APNRTS
## Membership QUICK Registration

HELP LINE
+91 8632340678
+91 8500027678
24 HOURS
MORE INFORMATION
https://apnrts.ap.gov.in
info@apnrts.com

Powered by NamastheAndhra.com